ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మంచిర్యాల సీఎస్ఐ చర్చిలో ప్రవచనాలు చదువుతున్న ఫాస్టర్లు

బెల్లంపల్లి: క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ఫాస్టర్ డీ.అర్పణ్

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 25: మంచిర్యాల జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువజామునే చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రీస్తు నామాన్ని స్మరించారు. పాస్టర్లు క్రీస్తు జననం గురించి ప్రవచనాలను బోధించారు. ప్రజలంతా ఏసు చూపిన బాటలో పయణించి దేవుని దీవెనలు పొందాలని సూచించారు. అనంతరం భక్తిగీతాలను ఆలపించి కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబురాలను చేసుకున్నారు. ఏసు జన్మ వృత్తాంతం తెలిసేలా చర్చిల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

• జన్నారంలో..

జన్నారం, డిసెంబర్ 25: క్రిస్మస్ సందర్భంగా మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చితో పాటుగా గాంధీ నగర్, రేండ్లగూడ, శ్రీలంకకాలని, పొనకల్, చింతగూడ గ్రామాల్లోని చర్చిలో క్రిస్టియన్లు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం క్రిస్టియన్లు చిన్నా పెద్దలందరూ కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ఫాదర్ బోధించిన శోత్రాలను విన్నారు.అనంతరం ఏసుప్రభువు కీర్తనలు పాడి భక్తి పారవశంలో మునిగిపోయారు. ఈకార్యక్రమంలో ఏసుప్రభువు భక్తులు పాల్గొన్నారు.

• దండేపల్లిలో..

దండేపల్లి, డిసెంబర్25: క్రైస్తవులు అత్యంత పవిత్రంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు మండలంలో వైభవంగా జరిగాయి. మండలకేంద్రంతో పాటు తాళ్లపే ట, చెల్కగూడ, నెల్కివెంకటాపూర్, మాదాపూర్, ము త్యం పేట చర్చిల్లో జరిగిన ప్రార్థనలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. చర్చిలో ఫాస్టర్ సందేశాన్ని శ్రద్ధగా విన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

• తాండూర్‌లో..

తాండూర్, డిసెంబర్ 25 : మండలంలోని రేపల్లెవాడ, రాజీవ్‌నగర్, కిష్టంపేట, గంపలపల్లి, కొత్తపల్లి, తాండూర్, ఐబీ, మాదారం తదితర గ్రామాల్లోని చర్చిల వద్ద క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఉదయం నుంచే ప్రజలు నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

• కోటపల్లిలో..

కోటపల్లి, డిసెంబర్ 25: మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రొయ్యలపల్లి, దేవులవాడ, కోటపల్లి, మల్లంపేట, జనగామ, కొల్లూర్, అన్నారం, నాగంపేట, బొప్పాం గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక పార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చర్చిల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం చర్చిల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ గ్రామాలకు చెందిన ఫాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

• చెన్నూర్ రూరల్ మండలంలో..

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 25: చెన్నూర్ మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కిష్టంపేట, ఆస్నాద్, కొమ్మెర, నాగపూర్, సోమన్‌పల్లి, పొక్కూర్ గ్రామాల్లో క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక పార్థనలు చేశారు. ఏసు ప్రభువు గురించి పాస్టర్లు వివరించారు. మండలంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేసినట్లు పాస్టర్లు తెలిపారు. యేసుక్రీస్తు జన్మదినం సం దర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన ఫాస్టర్లు, క్రైస్తవ కులస్థులు పాల్గొన్నారు.

• లక్షెట్టిపేటలో

లక్షెట్టిపేట, డిసెంబర్ 25 : పట్టణంతో పాటు మండలంలోని అన్నీ గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్‌ను ఘనంగా జరుపుకున్నారు. వేకువజాముననే స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించి కుటుంబసభ్యులతో కలిసి సమీపంలోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ రెవరెండ్ డెవిడ్‌పాల్ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చెల్ల నాగభూషణం, రాందేని వెంకటేశ్, రాందేని సుజాత, చింత సువర్ణ, పర్వీన్ సుల్తానా, సురేశ్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ శాహెద్ ఆలీతో పాటు నాయకులు చింత అశోక్, పింగిళి రమేశ్, ఆరీఫ్, రాందేని చిన్న వెంకటేశ్, గుత్తికొండ శ్రీధర్, చంద్రమౌళి, నవాబ్, మడిపల్లి స్వామి, ప్రభాకర్‌రెడ్డి, గోప చిన్నరమేశ్ పాల్గొన్నారు.

• మందమర్రిలో ..

మందమర్రి, డిసెంబర్ 25: పట్టణంలో క్రైస్తవ కుటుంబాల ప్రజలు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే క్రైస్తవులు తమ కుటుంబ సభ్యులతో కలసి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల ఫాస్టర్లు భక్తులకు పండుగ ప్రాధాన్యతను వివరించారు. చర్చిలలో ఏసును కొలుస్తూ భక్తులు పలు గేయాలను ఆలపించారు. అనంతరం ఒకరికోకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

• కన్నెపల్లిలో..

కన్నెపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని ఏసయ్యపల్లె, జన్కాపూర్ గ్రామాల్లో సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇండ్లను అందంగా అలంకరించుకొని క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. విందులు చేసుకున్నారు.

• వేమనపల్లి మండలంలో..

వేమనపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని నీల్వాయి గ్రామంలోని చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఫాస్టర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపీటీసీ సంతోష్‌కుమార్, ఎస్ఐ సుబ్బారావు, సర్పంచ్ గాలి మధులు హాజరై కేక్ కట్ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫాస్టర్ ఏసుక్రీస్తు బోధనలను వినిపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, క్రైస్తవులు పాల్గొన్నారు.

• కాసిపేటమండలంలో..

కాసిపేట, డిసెంబర్ 25 : సోమగూడెం, బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరీ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కల్వరీ ఫాస్టర్ ప్రవీణ్ ప్రత్యేక ప్రార్థనలు చేయగా భారీగా క్రైస్తవులు హాజరై క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో పాటు సోమగూడెం, కాసిపేట, దేవాపూర్ తదితర గ్రామాల్లో చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారుకూరి రాంచందర్, ముత్తినేని రవికుమార్, ముత్తె భూమయ్య, జైన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

• రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, డిసెంబర్ 25: పట్టణంలోని సెయింట్ పీటర్స్ చర్చితో పాటు పలు చర్చిలలో క్రిస్మస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్‌లోని సెయింట్ పీటర్స్ చర్చ్‌లో సోమవారం ఉదయ నుంచే క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ మందిరంలో క్రైస్తవులు లోక శాంతి కోసం ప్రార్థనలు చేశారు. సెయింట్ పీటర్స్ మహాదేవాలయం ఫాస్టర్ రెవ రెండ్ ఎం జాషువా క్రైస్తవ భక్తులను ఉద్దేశించి యేసు క్రీస్తు పుట్టుకను గూర్చిన దైవ సందేశాన్ని తెలియజేశారు. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ డియోసిస్ సెక్రటరీ డొలకల డేవిడ్ మాట్లాడారు. యేసు ప్రభువు పుట్టుక ప్రాధాన్యతను వివరించి ప్రభువు చూపిన మార్గంలో క్రైస్తవ భక్తులు నడుచుకోవాలని ఆయన సూచించారు. పాస్టరేట్ ట్రెజరర్ ఎం శరత్‌బాబు, అసిస్టెంట్ ట్రెజరర్ బోడ ప్రభుదయాల్, పాస్టరేట్ కే. దేవానందం, సండే స్కూల్ సూపరిండెంట్ డొలకల ఎస్తేర్ డేవిడ్, ఉమెన్ ప్రెసిడెంట్ ఎం కళావతి జాషువా, ఉమెన్ సెక్రటరీ సీహెచ్ ప్రేమలత రవి, యూత్ సభ్యులు కే. సుషాంత్, సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

• సీసీసీ నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 25: సీసీసీ నస్పూర్‌లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల బాధ్యులు కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబురాలు చేసుకున్నారు. సింగాపూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని రక్షణ సువార్త సంఘం చర్చిలో ఫాస్టర్ రామగిరి గిద్యోన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిల క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇక్కడ అట్కపురం సమ్మయ్య, రఘు, రాజ్‌కుమార్, సతీశ్, రమేశ్ పాల్గొన్నారు.

• బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, డిసెంబర్ 25: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సీఎస్ఐ చర్చి, పెంతకోస్తు చర్చితో పాటు పలు బస్తీలలో ఉన్న చర్చిలలో ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కన్నెపల్లి మండలం చాకెపల్లి గ్రామ అర్పణం గాస్పెల్ చర్చిలో ఫాస్టర్ ప్రవీణ్ నిరుపేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు.

పాదయాత్రలో పాల్గొన్న ధర్మజాగరణ సభ్యులు, భక్తులు

31 కిలోమీటర్లు మహా పాదయాత్ర

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 25 : లోక కల్యాణార్థం ధర్మ జాగరణ ఆధ్వర్యంలో 31 కిలోమీటర్లు మహాపాదయాత్రను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, మత మార్పిడినిఅడ్డుకొని హిందుత్వ బలోపేతానికి మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడ హనుమాన్ సాయి ఆల యం నుంచి బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, బాపూజీ కర్ణకంటి రవీందర్, శ్రీనివాస్, సందేశ్ గుప్తా, సాయి భావని, మల్లేశ్, శ్రీధర్, భక్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

తాండూర్, డిసెంబర్ 25 : మండల కేంద్రానికి చెందిన పేద మైనార్టీ కుటుంబానికి చెందిన యువతి వివాహానికి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆర్థిక సాయం అందించారు. మండల కేంద్రంలోని సుభద్ర కాలనీకి చెందిన కబీర్ కూతురు పెళ్లి కుదిరింది. వారు పూర్తిగా నిరుపేదలు. దీంతో తాండూర్‌కు చెందిన నాయకుడు ఇద్రిస్ బాయ్ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు తెలపడంతో వివేక్ వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. అట్టి డబ్బులు ఇద్రిస్ బాయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ ఈస ఆధ్వర్యంలో కబీర్ కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కబీర్ కుటుంబ సభ్యులు వివేక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైన సాంబయ్య, అఖిల్ పాషా, దిలీప్ ఉన్నారు.

రాష్ట్ర వైద్య మండలికి డా. శ్రీనివాస్ ఎంపిక

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 25: మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ ట్రామా, జా యింట్ రిప్లేస్మెంట్ సర్జన్ డా.యెగ్గన శ్రీనివాస్ తొలిసారిగా ఉత్తర తెలంగాణ నుం చి (టీఎస్ఎంసీ) రాష్ట్ర వైద్య మండలికి ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఏయిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్యానల్లకి గాను 96 మంది వైద్యులు ఎన్నికల్లో పోటీచేయగా తెలంగాణ రాష్ట్ర వైద్య మండలికి సంబంధించి హెచ్ఆర్‌డీఏ ప్యానల్‌కి ఎన్నిక చేసిన 13 మందిలో తను ఒకరినని పేర్కొన్నారు. ఈఎన్నికల్లో తెలంగాణ రిజిస్టర్డ్ డాక్టర్లు 48,000 ల మంది హెచ్ఆర్‌డీఏ ప్యానల్ కి చెందిన 13 వైద్యులకు తమ ఓట్లను వేసి 13కి పదమూడు స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని పేర్కొన్నారు. దశాబ్ద కాలం తర్వాత మొదటిసారిగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారని వెల్లడించారు. ఈ సందర్భంగా డా.యెగ్గన శ్రీనివాస్ తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన వైద్యు లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 28 (గురువారం) హైదరాబాద్‌లో ప్రమాణస్వీకారం ఉంటుందని తెలిపారు.

30న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు

మందమర్రి, డిసెంబర్ 25: ఈ నెల 30న క్రేజీస్టార్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో అకాడమీ అధ్యక్షుడు పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, కొరియోగ్రాఫర్ ఉప్పులేటి నరేశ్ తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను కళాకారులతో కలిసి నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోశ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సంతోశ్ మాట్లాడుతూ మరుగున పడిపోతున్న కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్న అకాడమీ సభ్యులను అభినందించారు. పోటీల్లో వివిధ జిల్లాల కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇక్కడ డాన్స్ మాస్టర్ కొండపర్తి సది, సాగర్, విజయ్, ఆసం కల్యాణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బెటర్ మైండ్స్ శిక్షకుడికి డాక్టరేట్

శ్రీరాంపూర్, డిసెంబర్ 25 : బెటర్ మైండ్స్ శిక్షకుడు శ్రీరాంపూర్‌కు చెందిన పాలకుల వెంకటేశ్‌కు సోషల్ యూనివర్సిటీ డాక్టరేట్ అందించి గౌరవించింది. వెంకటేశ్ శ్రీరాంపూర్ సాందీపాణి హైస్కూల్లో విద్యనభ్యసించారు. పీజీలో మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్స్‌లో పట్టభద్రులు అయ్యారు. 2011 నుంచి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ 2015లో స్వాడ్స్ అనే స్వచ్ఛంద సంస్థను ప్రా రంభించి ప్రభుత్వ స్కూల్ పిల్లలకు లైఫ్ స్కిల్స్ మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. 2017 నుంచి బెటర్ మైండ్స్ అనే ఇంటర్ నేషనల్ సంస్థ ద్వారా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు మెమోరీ అభివృద్ధిపైన ఎన్నో శిక్షణలు ఇచ్చామన్నారు. జూనియర్ చాంబర్ ఇంటర్ నేషనల్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి, పేద విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్ సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించిన సోక్రటీస్ సోషల్ యూ నివర్సిటీ ఢిల్లీ సంస్థ డాక్టరేట్ ప్రదానం చేసి సన్మానించింది. ఈ సందర్భంగా వెంకటేశ్ తన సేవలు గుర్తించి డాక్టరేట్‌తో గౌరవించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

మందమర్రిలో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య.

మందమర్రి, డిసెంబర్ 24: రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగరేణి కార్పొరేట్ ఏరియా జీఎం సేఫ్టీ గురువయ్య సూచించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కా ర్యాలయంలో సోమవారం ఏరియా జీఎం ఏ.మనోహర్, బెల్లంపల్లి రీజినల్ ఏజీఎం సేఫ్టీ గుప్తా, మందమర్రి ఏరియాలోని అన్ని గనుల అధికారులతో రక్షణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బొగ్గు గనుల్లో అన్ని రక్షణ చర్యలను చేపట్టాలని, రక్షణ చర్యల అనంతరమే ఉత్పత్తికి ఉపక్రమించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏఎస్ఓ ఎం.రవీందర్, డీజీఎం ఐఈడీ రాజన్న, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ విజయప్రసాద్, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

మంచిర్యాల వాసికి జాతీయస్థాయి అవార్డు

అవార్డు అందకుంటున్న డా.నూతి అభిలాశ్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 25: మంచిర్యాల పట్టణం రాంనగర్‌కు చెందిన డా.నూతి అభిలాశ్‌కు జాతీయ స్థాయి స్ఫూర్తి శిఖరం అవార్డు లభించింది. అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహితీ సామాజిక సేవా సంస్థ అర్యాణి సకల కళా వేదిక, శ్రీ గౌతమేశ్వరా సాహితీ కళా సేవా సంస్థ సంయుక్తంగా ఫిలీం భవన్ కరీంనగర్ వేదికగా జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయి స్ఫూర్తి శిఖరం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అర్యానీ అండ్ గౌతమేశ్వర సంస్థల అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ విద్యారంగంలో రెండు ప్రపంచ రికార్డులను పొందిన నూతి అభిలాష్ ఉపాధ్యాయ, సాహితీ, సామాజిక రంగాల్లో ప్రతిభకు, కృషికి గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి అవార్డును ప్రదా నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా.నూతి అభిలాష్ మాట్లాడుతూ ముమ్ము దు కూడా విద్యా, సాహితీ, సామాజిక రంగాల్లో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ ప్రముఖ కవి రచయిత, భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు డా. వైరాగ్యం ప్రభాకర్, స్త్రీ కంఠ గాయకులు, గిన్నిస్ బుక్ హోల్డర్ డా.సుబ్రమణ్య దీక్షితులు, రంగస్థల నటులు కుమారి బి.ఎన్ కృష్ణ కుమారి, పర్యావరణ వేత్త పిట్టల రవిబాబు, కవి వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

మందమర్రిలో కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఏసీపీ సదయ్య

- బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య
- కౌంటింగ్ కేంద్రం పరిశీలన

మందమర్రి, డిసెంబర్ 25 : సింగరేణిలో యూనియన్ గుర్తింపు ఎన్నికల నిబంధనలను ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బంది, యూనియన్‌ల నాయకులు విధిగా పాటించాలని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య సూచించారు. ఈ నెల 27న జరుగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కేంద్రాన్ని మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ అధికారులు, మందమర్రి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై చంద్రకుమార్‌లతో కలిసి ఏసీపీ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల నిర్వహణ అధికారుల నుంచి పాసులు పొందిన కౌంటింగ్ ఏజెంట్లు, యూనియన్ నాయకులను మాత్రమే సెంటర్‌లోకి అనుమతిస్తామని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు సీఈఆర్ క్లబ్ ఎడమ వైపు గేటు ద్వారా ఏర్పాటు చేసిన మార్గంలో లోపలికి రావాలని, ఎన్నికల నిర్వహణ అధికారి వద్ద పాస్ తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో విధులు నిర్వహించే అధికారులు పాస్ ధరించాలన్నారు. కౌంటిం గ్ సిబ్బందితో పాటు కౌంటింగ్ ఏజెంట్లు సెల్ ఫోన్‌లను వెంట తీసుకురారదని ఆయన పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది, యూనియన్‌ల నాయకులు, ఏజెంట్లు నిర్ధేశిత ప్రదేశాలలోనే వాహనాలను పార్క్ చేయాలని ఆయన సూచించారు. యూనియన్‌ల నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో బారీకేడ్ల వెలుపల ఉండాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా సాయం త్రం ఆరు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు దారిని మళ్లించినట్లు ఆయన చెప్పారు. శ్రీరాంపూర్ వైపు వెళ్లే వారు సింగరేణి పార్క్ పక్కన గల రహదారి గుండా మార్కెట్ మీదు గా వెళ్లాలని, బెలంపల్లి వైపు వెళ్లే వారు సాయి బాబా ఆలయం పక్క నుంచి మార్కెట్ మీదుగా వెళ్లాలని ఆయన సూచించారు. కౌంటింగ్ సందర్భంగా పట్టణంలో 144 సెక్షన్‌ను అమలు చేస్తామని ఆయన తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

కాసిపేట, డిసెంబర్ 25 : సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. సోమవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 1వ గని, కాసిపేట 2 ఇంక్లైన్ గనులపై ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐఎన్‌టీయూసీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, సింగరేణిలో సమస్యలు పరిష్కరించి కార్మికుల హక్కులు అమలు పరుస్తామన్నారు. ఉద్యోగ, ఉపాధి మార్గాలు పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. ఐఎన్‌టీయూసీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధం శెట్టి రాజమౌళి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, సెంట్రల్ కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, మాజీ జడ్పీటీసీ రౌత్ సత్తయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, నస్పూరి నర్సింగ్, సిద్ధం తిరుపతి, ఫిట్ సెక్రటరీ రవీందర్, సామల లక్ష్మణ్, కారుకూరి తిరుపతి, సర్పంచ్ శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌కు చేరిన అయోధ్య అక్షింతలు

తాండూర్, డిసెంబర్ 25 : హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని రామ మందిర నిర్మాణం శ్రీరామచంద్రుని జన్మస్థలం అయోధ్యలో పూర్తయి జనవరి 22న ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కానున్న శుభ సందర్భంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రామచంద్రుని పాదాల చెంత పూజలు అందుకుని దేశంలోని వివిధ గ్రామాల్లోని అనంత కోటి రామభక్తుల చెంతకు శ్రీరామచంద్రుని అక్షింతలు చేరుతున్నాయి. అందులో భాగంగా సోమవారం స్థానిక కిష్టంపేట ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్న స్వామివారి కలశం, అక్షింతలు, కరపత్రాలు తదితరాలు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల చేత పూజలు చేసి హారతులు ఇచ్చారు. అనంతరం అక్షింతలను పల్లకీలో ఉంచి, ప్రజలు తమ తలపై ఎత్తుకొని తాండూర్ పురవీధుల్లో శోభాయాత్రగా సమీప ఆలయాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పలువురు మాట్లాడుతూ అక్షింతలు తీసుకున్న ప్రతి ఒక్కరి జన్మ ధన్యమవుతుందన్నారు